# 75 గజల్లో ఇళ్లు ఎలా నిర్మిస్తారు ?

- అర్హుల ఇళ్ళ స్థలాల కంటే అనర్హుల స్థలాలకు పెద్దపీట
- బి.ఆర్.యస్ ఎన్నికల ముందు ఆడుతున్న హైడ్రామా
- ఎమ్మెల్యే, కౌన్సిలర్లు చేతుల్లో స్థలాలు
- ఎమ్మెల్యే, వారి కుమారుడు కమీషన్స్ భూదందాలు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 250 గజాల స్థలం
- రూ.5 లక్షలతో ఇచ్చి పేదలకు ఇళ్ళ నిర్మాణం చేస్తాం
- జర్నలిస్టులకు వెంటనే ఇళ్ళ స్థలాలు కేటాయించాలి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**శామ్, సెప్టెంబర్28(కెరటం ప్రతినిధి)**

75 గజల్లో ఇళ్లు ఎలా నిర్మిస్తారని, అర్హుల ఇళ్ళ స్థలాల కంటే అనర్హుల స్థలాలకు పెద్దపీట వేశారని, ఇదంతా బి.ఆర్.యస్ ఎన్నికల ముందు ఆడుతున్న హైడ్రామా అని, ఎమ్మెల్యే, కౌన్సిలర్లు చేతుల్లో స్థలాలు ఆక్రమించుకున్నారని, ఎమ్మెల్యే, వారి కుమారుడు కమీషన్స్ భూదందాలు ఆగడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 250 గజాల స్థలం, రూ.5 లక్షలతో ఇచ్చి పేదలకు ఇళ్ళ నిర్మాణం చేస్తామని, జర్నలిస్టులకు సైతం వెంటనే ఇళ్ళ స్థలాలకు కేటాయించాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు గల జిల్లా కాంగ్రెస్ కార్యాయలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ.. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నామని, మొత్తం బి.ఆర్.యస్ ప్రభుత్వం చేస్తుందని బోగస్ మాటలు చెప్పుకుంటూ మాయమాటలతో ఎమ్మెల్యే పబ్బం గడుపుతున్నాడని, 75 గజలలో ఇల్లు నిర్మాణం ఎలా జరుగుతుందని, అసలు నిజంగా అర్హూలకు ఇచ్చారా? అని ప్రశ్నించారు.

కేవలం పట్టణ కౌన్సలర్ చేతుల్లో వారికి, ఎమ్మెల్యే, ఆయన కుమారుడికి నచ్చిన వారికి ఇచ్చారా తప్ప నిజమైన ఇల్లు లేని వారికి నాయ్యం జరుగలేదన్నారు. ఇట్టి స్థలాల విషయంలో శ్వేత పత్రం విడుదల చేయాలి, నిజమైన పేదలకు ఇల్లు లేని వారికి ఇళ్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. అర్హూల కంటే అనర్హూలకు ఎక్కువగా కేటాయించడం విడ్డూరంగా ఉందని, నియోజకవర్గంలో ఇటీవల 200వందల మందికి వచ్చిన దళిత బందులో ఎమ్మెల్యే, అతని కుమారుడు ప్రతి ఒక్కరి దగ్గర మూడు లక్షల రూపాయలు కమీషన్స్ తీసుకోవడం, అదే విధంగా బీసీ బందు, మైనార్టీ బందులలో కూడా తీవ్ర అక్రమాలు కమీషన్స్ తీసుకోవడం జరుగుతుందని, ఇట్టి విషయం కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళతామని, మొన్న ఇచ్చిన స్థలాలలో చాలా మందికి వారి స్వలాభం కోసం డ్రా తీసే టైంకి బాక్స్‌లో వేయడం విచిత్రంగా ఉందని, ఏ రకంగా ప్రజలకు అన్యాయం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజల మధ్య ఉంటు ప్రజల కోసం శ్రమిస్తున్న అదే విధంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, రెండు నెలలు ఓపిక పడితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు 250 గజాల స్థలం ఇచ్చి, 5లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాలకు నాయ్యం జరుగుతుందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బి.బ్లాక్ డెలిగేట్ రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, ఐఎన్‌టియూసీ జిల్లా అధ్యక్షులు జెలిల్, ఏ బ్లాక్ డెలికేట్ చావా వీరయ్య చౌదరి, ఏఐటియూసీ జనరల్ త్యాగరాజన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్ నాయక్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఎల్‌డిఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజు, చుంచుపల్లి మండల బీసీ సెల్ అద్యక్షులు సిరంగి శ్రీను, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు జరీన, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాలి, దన్ బాద్ సునీల్, లీగల్ సెల్ నియోజకవర్గ అద్యక్షులు అరకల కర్ణకర్, మైనార్టీ పట్టణ నాయకులు అక్బర్, చుంచుపల్లి మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, ఫైజుద్దిన్, ఖాదర్, బత్తుల వెంకటేశ్వరరావు, లక్ష్మణచారి, సైమన్, సారంగాపాని, రముర్తి, థామస్, చిట్టి రామవరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సల్లంగ చూడు స్వామీ..

- ప్రజలకు అన్ని విఘ్నాలు తొలగిపోవాలి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- నిమర్జనానికి బయల్దేరిన గణ నాధులకు పూజలు



**శామ్, సెప్టెంబర్28(కెరటం ప్రతినిధి)**

ప్రజలకు అన్ని విఘ్నాలు తొలగిపోవాలని, ప్రతి ఒక్కరికీ వరసిద్ధి వినాయకుని ఆశీష్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు



కలుగచేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక ప్రకాశం స్టేడియం నందు విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమర్జనానికి బయల్దేరిన వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలుకుతు శోభయత్ర ర్యాలీలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఏ బ్లాక్ డెలికేట్ చావా వీరయ్య చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్ నాయక్, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజు, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, లక్ష్మీదేవిపల్లి మండల బీసీ సెల్ నాయకులు జక్కుల శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు ఏం.డి అక్బర్, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, మైనార్టీ చుంచుపల్లి నాయకులు పక్రోద్దిన్, పట్టణ మైనార్టీ నాయకులు ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.



## చీర్ ఫుల్, స్నేహపూర్వక వాతావరణంలో బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ 11వ వార్షికోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబర్28(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్ రీజియన్లో అతిపెద్ద బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ 11వ వార్షికోత్సవాన్ని చీర్ ఫుల్, స్నేహ పూర్వక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ చార్టర్ లో 124 మంది సభ్యులు గలరు. హైదరా బాద్‌లోని పార్క్ హయత్ హెూటల్లో గురువారం ఈ చీర్ ఫుల్ ఈవెంట్




జరి గింది. ఈ వార్షికోత్సవానికి 147మంది సందర్శకులను ఆహ్వానించారు. సభ్యులు 189 బిజినెస్ రిఫరల్స్ చేంజ్ చేసుకున్నారు. దీంతో వారిలో వారికి వ్యాపార సహకారం అందనుంది. బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా, బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, బీఎన్ఐ క్యాపిటల్ అధ్యక్షుడు సందీప్ జైన్, బీఎన్ఐ క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, బీఎన్ఐ క్యాపిటల్ కార్యదర్శి కోశాధికారి డాక్టర్ వేణుగోపాల్ వీరమనేని తదితరులు ఈ చిరస్మరణీయ ఈవెంట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత పదకొండు సంవత్సరాలుగా పనిచేసిన మాజీ హెడ్ టేబుల్ సభ్యులు, సహాయ డైరెక్టర్లను సత్కరించారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

- -పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, సెప్టెంబర్28(కెరటం ప్రతినిధి)**

మధ్యాహ్న భోజన కార్మికులకు జీఓ నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద 9వ రోజుకు చేరుకున్న మధ్యాహ్న భోజన భోజన కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 8 ప్రకారం వంట కార్మికులకు పెంచిన రూ.2000 తో కలిపి వేతనాలు రూ.3000 అసెంబ్లీలో



ప్రకటించిన తేదీ :15-02-2022 నుండి ఏరియర్స్ తో చెల్లించాలని,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ కేటాయించాలని,వంట సరకులతో పాటు గ్యాస్ సిలిండర్ల్,వంట పాత్రలు కోడిగ్రుడ్లు ఇవ్వాలని,ప్రమాద బీమా సౌకర్యం,గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. వంట కార్మికుల ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, సతేనపల్లి విజయలక్ష్మి,దాసుల పుష్ప,బాధిలా మంగ తదితరులు పాల్గొన్నారు.






## కూసన వీరభద్రంకు

# కార్మిక రత్న జాతీయ అవార్డు

**అభినందనలు తెలియజేసిన టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**శామ్, సెప్టెంబర్28(కెరటం ప్రతినిధి)**

బహుజన సాహిత్య అకాడమీ కార్మిక రత్న జాతీయ అవార్డును బిఆర్ఎస్ అనుబంధ కార్మిక తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రీజినల్ సెక్రటరీ, ఎంపీటీసీ కూసాన వీరభద్రంకు ఎంపిక చేయడం పట్ల టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అభినందనలు తెలిపారు. రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ అవార్డు అక్టోబర్ నెల 15వ తేదీన న్యూ ఢిల్లీలో నాల్గవ బహుజన సాహిత్య అకాడమీ వార్షికోత్సవ సభలో ప్రదానం చేయనున్నారని, 27 రాష్ట్రాల నుండి ఎంపిక చేసినటువంటి వారికి ఈ అవార్డులను ప్రదానం చేయను న్నారని, అందులో భాగంగా తెలంగాణ నుండి ప్రత్యేకించి బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న కూసాన వీరభద్రంకు దక్కడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఈ సమావేశంలో గోపు కుమార్ స్వామి, నిమ్మల రాజేశ్వరరావు, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్కే గౌస్, ఎం.డి సత్తార్ పాష, శనగరపు కుమార్, అజ్మీర నరేష్, ఎండి గౌస్, మిత్రులు శ్రేయోభిలాషి తదితరులు పాల్గొన్నారు.



## గణేశుని శోభాయాత్రను ప్రారంభించిన రంగా కిరణ్

**శామ్, సెప్టెంబర్28(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం శ్రీ విజయ విఘ్నేశ్వర (గణేష్ టెంపుల్) ఆలయంలో గణేశుని శోభాయాత్రను ప్రత్యేక పూజలతో కొత్తగూడెం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, గౌరవ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్, ఆనవాయితీగా గణేశుని పూజా కార్యక్రమాలు నిర్వహించి గణేష్ టెంపుల్ నుంచి శోభాయాత్రగా ప్రకాశం స్టేడియం వరకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషకరమైనది, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరుపుకోవాలని కోరారు. కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ సంవత్సరాలుగా ఆనవాయితీగా శ్రీ విజయ విఘ్నేశ్వరుని ఆలయ గణేశుని నవరాత్రి పూజలు నిర్వహించుకున్న తర్వాత నిమజ్జన కార్యక్రమంలో ఘనమైన శోభాయాత్రగా గణేష్ టెంపుల్ నుండి ప్రకాశం స్టేడియం వరకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు యెర్ర కామేష్, శ్రీమణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

